నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
సోమవారం | సెప్టెంబర్ 18, 2023 | www.navatelangana.com

ప్రభుత్వ విప్‌కు ఎస్ఎస్ఏ ఉద్యోగుల వినతి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జాతీయ సమైక్యత దినోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ శంబిపూర్ రాజుకు ఎస్ఎస్ఏ ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. 21 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించడం లేదని, సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకేళ్లి పరిష్కరించేల చూడాలని విన్నవించారు. ముఖ్యమంత్రి దృష్టికి సమస్య తీసుకువెళ్తానని హామీ ఇచ్చినట్లు ఉద్యోగులు తెలిపారు. కాగా 21వ రోజు దీక్షకు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కాంబ్లే బాలాజీ, జిల్లా అధ్యక్షుడు కొండ బ్రహ్మయ్య మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా కోశాధికారి నగేష్, మీడియా ప్రతినిధి గేడేకార్ సంతోష్ కుమార్, పీటీఐ అధ్యక్షుడు సత్యనారాయణ, రమేష్, రాజేష్, సతీష్, కేజీబీవీ సీఆర్టీలు సురేఖ రాథోడ్, నాన్ టీచింగ్ సిబ్బంది భవాని, తిరుమల, మమత పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తాం

నవతెలంగాణ-నస్పూర్



అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలను అందిస్తామని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ అన్నారు. ఆదివారం సీసీసీలోని సింగరేణి ఆఫీసర్స్ క్లబ్‌లో ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సింగరేణి ప్రాంతంలో నివాసముంటున్న వారిలో 95 మందికి ఇళ్ల పట్టాలు అందించామన్నారు. ఇప్పటి వరకు సింగరేణి ప్రాంతంలో 2750 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని గుర్తు చేశారు. అభివృద్ధిలో ముందుకు సాగుతున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ పఠాన్, మున్సిపల్ చైర్మెన్ ఈసంపల్లి ప్రభాకర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మె ఉధృతం..!

- వారం రోజులకు చేరిన నిరవధిక దీక్షలు
- జిల్లా, మండల కేంద్రాల్లో హోరెత్తుతున్న నిరసనలు
- కేంద్రాల్లో పిల్లలకు లభించని పౌష్టికాహారం
- ప్రభుత్వం దిగొచ్చేవరకు పోరాడుతామని స్పష్టీకరణ

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరుబాట పట్టిన అంగన్‌వాడీల సమ్మె మరింత ఉధృతమవుతోంది. ఇప్పటికే వీరి నిరసన వారం రోజులకు చేరుకుంది. ప్రభుత్వం దిగొచ్చి డిమాండ్లు పరిష్కరించే వరకు పోరుబాట వీడేదిలేదని స్పష్టం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మెజార్టీ అంగన్‌వాడీలు, ఆయాలు సమ్మెబాట పట్టడంతో అనేక చోట్ల అంగన్‌వాడీ కేంద్రాలు మూతపడ్డాయి. పిల్లలకు పౌష్టికాహారం లభించడం లేదు. గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందడం లేదు. చిన్నారులకు ఆటాపాటలతో కూడిన చదువుకు ఆటంకం ఏర్పడుతోంది. అంగన్‌వాడీలు సమ్మెలో ఉండటంతో కొన్ని చోట్ల అధికారులు బలవంతంగా కేంద్రాలు తలుపులు తెరిపించారు. కానీ పౌష్టికాహారం మాత్రం అందించడం లేదని అంగన్‌వాడీలు చెబుతున్నారు. ప్రభుత్వం ఇటీవల కొన్ని హామీలు ఇచ్చినప్పటికీ మెజార్టీ అంగన్‌వాడీలు వీటిని అంగీకరించడం లేదు. వీటితో ఏ మాత్రం ప్రయోజనం లేదని స్పష్టం చేస్తున్నారు. తమ డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాటం ఆపేదిలేదని సంఘం నాయకులు స్పష్టం చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

చిన్నారులకు ఆటపాటలతో కూడిన చదువుతో పాటు గర్భిణీలు, బాలింతలు, కిషోరబాలికలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించి పౌష్టికాహారం అందిస్తూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్న అంగన్‌వాడీ ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తోంది. గత వారం రోజులుగా విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం సమస్య పరిష్కారం దిశగా కృషిచేయడం లేదనే విమర్శలున్నాయి. సీఐటీయూ, ఏఐటీయూసీ అనుబంధ అంగన్‌వాడీలు, ఆయాలు డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు నిరవధిక దీక్షలు విరమించే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తున్నారు. ఏండ్లుగా క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేస్తున్నా అరకొర వేతనాలు అందుకోవడం.. ఎలాంటి ప్రయోజనాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇతర రాష్ట్రాలైన పాండిచ్చెరి, తమిళనాడులో కనీసం వేతనం రూ.26వేలు అందజేయడంతో పాటు పర్మినెంట్ చేశారని.. అస్సాం రాష్ట్రాల్లో కనీస వేతనం రూ.26వేలతో పాటు రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ అంగన్‌వాడీలకు రూ.4లక్షలు, ఆయాలకు రూ.2లక్షల చొప్పున అందజేస్తోందని తెలిపారు. కేరళలోనూ అంగన్‌వాడీలకు ఆరోగ్యకార్డులు అందజేస్తోందని సంఘం నాయకులు చెబుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రూ.13,650అందజేస్తోందని.. ఇందులో కేంద్రం రూ.4200అందజేయగా.. రాష్ట్ర ప్రభుత్వం మిగితా వేతనం అందిస్తోందని వివరించారు.

ఉధృతమవుతున్న పోరు..!

గత వారం రోజులుగా సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మెజార్టీ అంగన్‌వాడీ కార్యకర్తలు నిరవధిక దీక్షలు చేపడుతున్నారు. జిల్లా, మండల కేంద్రాల్లో రోజూ వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్నారు. ప్రభుత్వం ఇటీవల అంగన్‌వాడీలకు కొన్ని హామీలు ఇచ్చింది. మినీ అంగన్‌వాడీలను మెయిన్ కేంద్రాలుగా మార్చడం, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ అంగన్‌వాడీలకు రూ.లక్ష, ఆయాలకు రూ.50వేల చొప్పున అందజేస్తామని, మట్టి ఖర్చుల కింద అంగన్‌వాడీలకు రూ.20వేలు, ఆయాలకు రూ.10వేలు అందజేస్తామని హామీనిచ్చింది. కానీ సీఐటీయూ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు వీటిని అంగీకరించడం లేదు. రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ అంగన్‌వాడీలకు రూ.10లక్షలు, ఆయాలకు రూ.5లక్షల చొప్పున అందజేయాలని, ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, మట్టి ఖర్చులకు ఇద్దరికీ సమానంగా అందజేయాలని డిమాండ్ చేస్తున్నారు. కనీస వేతనం రూ.26వేలు అందజేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం దిగొచ్చే వరకు ఉద్యమాన్ని విరమించేదిలేదని స్పష్టం చేస్తున్నారు.

ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలి

- డి.రాధ, ఏఐటీయూసీ జిల్లా నాయకురాలు



అనేక ఏండ్లుగా అరకొర వేతనాలతో విధులు నిర్వర్తిస్తున్నాం. ప్రస్తుతం పెరిగిన నిత్యావసర ధరలకు ప్రభుత్వం అందించే వేతనం ఏ మాత్రం సరిపోవడం లేదు. కనీస వేతనం రూ.26వేలతో పాటు వివిధ రకాల డిమాండ్లన్నింటినీ నెరవేర్చాలి. ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తాం.

డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాటం

- కే.సునీత, అంగన్‌వాడీల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు(సీఐటీయూ)



అంగన్‌వాడీల డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె కొనసాగిస్తాం. ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన హామీలు ఏ మాత్రం ఆమోదయోగ్యం కానివి. కనీస వేతనం రూ.26వేలతో పాటు ఉద్యోగ భద్రత, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ రూ.10లక్షల చొప్పున అందజేయాలి. మట్టి ఖర్చులు ఇద్దరికీ సమానంగా అందజేయాలి. ప్రభుత్వం స్పందించి వెంటనే డిమాండ్లు నెరవేర్చాలి.

వివాహిత మహిళ అదృశ్యం

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని డబ్బా బారెగూడ గ్రామంలో వివాహిత మహిళ అదృశ్యమైన ఘటన శనివారం జరిగింది. ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం మోర్లే వసంత్, పద్మ కు 16 సంవత్సరాల క్రితం వివాహం అయింది. వీరికి ముగ్గురు సంతానం ఉన్నారు. వసంత్ పొలం పనులకు ఉదయం వెళ్లాడు. తల్లి పద్మతో పెద్ద కుమారుడు సంజీవ్ ఇంట్లో ఉన్నారు. మధ్యాహ్నం 3.30గంటల సమయంలో ఇంటికి వచిన వసంత్‌కు భార్య కనిపించలేదు. కుమారుడు సంజీవన్‌ను అడిగాడు. మధ్యాహ్న సమయంలో వేరే పొలానికి పనులకు వేళ్లిందన్నాడు. సాయంత్రం అయిన ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చి వేతికాడు. అయిన ఆచూకి తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వసంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు ఆరెకుల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. మండలానికి చెందిన రౌతు సాగర(సీఆర్‌పీఎ), చపిడె గణేష్(నేవి), బుజాడి నరేందర్(సీఐఎస్ఎఫ్), దందెర లావణ్య(ఏఈఓ), విద్యాసాగర(బీఎస్ఎఫ్)లో ఉద్యోగాలు సాధించారు. వీరిని ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి ఎలుకరి చంద్రశేఖర్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరె కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని, దానికి సహాయ సహకారాలు అందిస్తామని, అత్యున్నత స్థాయి ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతి, ఉద్యోగ సంక్షేమ సంఘం సభ్యులు అంజన్న, వెంకటేశ్, శేఖర్, గణేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు పెరుగుతున్న మద్దతు

నవతెలంగాణ-తాండూర్

క్రమబద్ధికరించాలని, సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు స్థానికులు, పార్టీల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుందన్నారు. మండలంలోని మాదారం సెంటర్‌ను ఐసీడీఎస్ అధికారులు పోలీసుల సహకారంతో కేంద్రానికి సీల్ వేసి వేళ్లారు. దీంతో గ్రామస్థులు వేరే వారు కేంద్రం ఓపెన్ చేయకుండా మరో తాళం వేశారు. మా టీచర్ మాకే కావలంటు నినాదాలు చేశారు. ఎవరు వచ్చిన సరైన పౌష్టికాహారం పంపిణీ చేయలేరని స్పష్టం చేస్తున్నారు. గ్రామస్థుల ఐక్యత కారణంగా ఇతర శాఖల ఉద్యోగులు ఇక్కడ విధులు నిర్వహించడానికి బయపడుతున్నట్లు తెలిసింది. మరో పక్క బీఎల్ఓలుగా అంగన్‌వాడీలే ఉండడంతో ఓటర్ నమోదు ప్రక్రియ ముందుకు సాగడం లేదు. దీంతో రెవెన్యూ అధికారులపై ఒత్తిడిళ్లు పెరిగుతున్నాయి.

పెంచికల్‌పేట్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆదివారం బీజేపీ మండల అధ్యక్షుడు జునుగరి మధూకర్ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్ల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. వారికి మద్దతుగా బీజేపీ ఉంటుందన్నారు.

64వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలోని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం 64వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు పలువురు నాయకులు మద్దతు తెలిపి సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు ధర్నాలు చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసేంత వరకు ఆందోళన కొనసాగుతాయని స్పష్టం చేశారు.

ఆదిలాబాద్ స్పిన్నింగ్ మిల్లులో అగ్నిప్రమాదం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

స్పిన్నింగ్ మిల్లులో అగ్నిప్రమాదం జరిగిన ఘటన ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాలిలా పట్టణంలోని అష్టలక్ష్మి స్పిన్నింగ్ మిల్లులోని అండర్ గ్రౌండ్‌లో ఈ ప్రమాదం ఏర్పడింది. పత్తికి సంబంధించిన డస్టు వేడి కారణంగా అగ్ని ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది వెళ్లి మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో దాదాపు రూ. లక్ష వరకు నష్టం వాటిలినట్లు స్టేషన్ అధికారి శివాజీ దుర్గే తెలిపారు.

తెలంగాణ ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టిన కేసీఆర్

నవతెలంగాణ-కాసిపేట

ముస్లింల ఓట్ల కోసం సీఎం కేసీఆర్ నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని ఎంఐఎం పార్టీకి తాకట్టు పెట్టారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బెల్లంపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి కొయ్యల ఏమాజి ఆరోపించారు. ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాలను ఎగురవేశారు. శిశుమందిర్ ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాం, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి నిజాం సైన్యాన్ని లొంగదీసుకున్నారని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం సంస్థానాన్ని దేశంలో విలీనం చేశారన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేశవ్ రెడ్డి, మండల అధ్యక్షుడు రామయ్య యాదవ్, జిల్లా సీనియర్ నాయకులు దూది ప్రకాష్, అట్యాపురం రమేష్, నవీన్, నర్సింగ్, పెద్దపల్లి శంకర్, పోషం, ప్రభాకర్, సత్యనారాయణ రెడ్డి, దుర్గయ్య, బుచ్చయ్య, సంతోష్ పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం బీజేపీ మండల అధ్యక్షుడు మధూకర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అలాగే బీఎస్పీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు రామిళ్ల దేవాజీ, అసెంబ్లీ అధ్యక్షుడు కొండ రాంప్రసాద్‌తో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలి

హాజీపూర్ : 18 ఏండ్లు నిండిన యువతీయువకులు ఓటు హక్కు కలిగి ఉండాలని ఆర్డీఓ రాములు అన్నారు. ఆదివారం తహసీల్దార్ సతీష్ కుమార్‌తో కలిసి మండలంలోని కొలాంగూడ గిరిజన గ్రామంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈనెల 19వ తేదీ వరకు నమోదు, సవరణకు గడువు ఉందన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సాయుధ పోరాటంపై మాట్లాడే హక్కు బీజేపీకి లేదు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు టి.జ్యోతి




నవతెలంగాణ- నిర్మల్

ప్రజల మధ్య వైశమ్యాలు సృష్టించేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రయత్నిస్తుందని ఈ ప్రయత్నానికి వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు టి.జ్యోతి పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్మల్ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆద్వర్యంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్‌కుమార్ అధ్యక్షతన ముగింపు సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన టి.జ్యోతి మాట్లాడారు. సెప్టెంబర్ 10 నుండి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జరుపుతున్నామని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను, వాస్తవాలను ప్రజలముందు ఉంచేందుకు పార్టీ కృషిచేస్తోందని తెలిపారు. 1946 జూలై 4న దొడ్డి కొమరయ్య అమరత్వంతో మొదలైన తెలంగాణ సాయుధ పోరాటం 1951 సెప్టెంబర్17 వరకు సుదీర్ఘకాలం నైజాం నవాబుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందన్నారు. నాటి తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో బీజేపీ, సంఘ్ పరివార్ శక్తులకు ఎలాంటి పాత్ర లేదన్నారు. కానీ ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందువులంతా తిరుగుబాటు చేశారని తెలంగాణ సాయుధ పోరాటానికి మతం రంగు రుద్దడానికి బీజేపీ ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. హైదరాబాద్ సంస్థానం విలీనం గురించి మాట్లాడుతున్న బీజేపీ నాయకులు దేశంలో అనేక ప్రాంతాల్లో ఉన్న ఇతర సంస్థానాల విలీనం గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన దాంట్లో హిందూ, ముస్లింలు ఉన్నారని విషయం బీజేపీ నాయకులు గుర్తుంచుకోవాలని సూచించారు. కుల మతాలకతీతంగా నైజాం అణచివేతకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఉద్యమాలు చేస్తే అప్పటి బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఎందుకు పోరాటంలో పాల్గొనలేదని ప్రశ్నించారు. జాతీయ ఉద్యమంలో బ్రిటిష్ వారి అడుగులకు మడుగులొత్తిన బీజేపీ నాయకులు నేడు దేశభక్తులమని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. దేశంలో ఉన్నటువంటి అనేక సంస్థానాలకు అండగా నిలిచింది ఆర్ఎస్ఎస్ అనే విషయం ఎందుకు మర్చిపోతున్నారని ఆమె ప్రశ్నించారు. నైజాంకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులు కాదని ఆర్య సమాజం పోరాడిందని చరిత్రను వక్రీకరించేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆర్య సమాజం ఏనాడూ పాల్గొనలేదని హైదరాబాద్ సంస్థానంలో హిందూమత హక్కుల కోసం కార్యక్రమాలను చేసిందని తెలిపారు. ముస్లిం మత చాందసవాద సంస్థలు రజాకారుల మద్దతుతో ప్రజల మధ్య మత వైశ్యమ్యాలు సృష్టించేందుకు నిరంతరం ప్రయత్నాలు చేశాయని తెలిపారు. ఈ ఘర్షణల్లో 40వేల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని సుందర్లాల్ కమిటీ నివేదిక తెలియజేస్తుందన్నారు.వెట్టిచాకిరి గురించి ఆర్య సమాజ్ ఎప్పుడు మాట్లాడలేదన్నారు .తెలంగాణ ప్రజలంతా కుల, మతాలతో నిమిత్తం లేకుండా ఐక్యంగా నైజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. నైజాం ఫ్యూడల్ పాలనలో జమీందార్లు, జాగిర్దార్లు అనేక మంది హిందువులనే విషయం బీజేపీ నాయకులు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రైతులు, కూలీలు, దళితులు, మహిళలపై రజాకార్లు చేసిన అకృత్యాలు, దౌర్జన్యాలు కనిపించడం లేదా అని అన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో 4వేల మంది ప్రజలు అమరులైనారని పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దేశ వ్యాప్తంగా అనేక రైతాంగ పోరాటాలకు నాంది పలికిందని అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు యం. అడివయ్య, బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 గురించి రాజకీయ పార్టీలకు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. విమోచన దినోత్సవం పేరుతో బీజేపీ జాతీయ సమైక్యదినంగా బీఆర్ఎస్ జరుపుతున్నాయని అన్నారు. సెప్టెంబర్ 17 గురించి మాట్లాడుకోవడం అంటే నైజాం ఫ్యూడల్ పాలన నుండి తెలంగాణకు విముక్తి జరిగిన సందర్భాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. కానీ నేడు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ రాబోయే ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకు సెప్టెంబర్ 17ను వాడుకుంటున్నాయన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మివేయడమే దేశ భక్తిగా భావిస్తోందని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందనీ అన్నారు. నల్లధనం బయటకు తెస్తామని 2014 చెప్పిన మాటలు ఏమైనాయని ప్రశ్నించారు. ఏట 2 కోట్ల ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ధరల పెరుగుదలను అరికట్టలేని అసమర్ధులు దేశాన్ని పరిపాలిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలంగాణ ప్రభుత్వం ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చి నేడు వాటి గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం చేస్తుంటే వాటిని నిర్బంధాలతో అణచివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజలంతా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌతమ్ కృష్ణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్, బి.సుజాత, జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి, అరవింద్, గంగామణి, ఇప్ప లక్ష్మణ్, జిల్లా నాయకులు ఫసియోద్దిన్, నగెల్లి నర్సయ్య, లలిత, నవీన్, రాజమణి, రజిత, అతీక్, మున్న, ఖాజా, రఫీ, భరత్ సింగ్, భీమ్‌రావు, ముత్తన్న, రమేష్, కొబ్బానిల్ల నవీన్‌లతో పాటు వివిధ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భగీరథ కార్మికుల సమ్మె విచ్చినం చేస్తే సహించేది లేదు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సమస్యలు పరిష్కరించాలని, సమ్మెను విచ్చనం చేసే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని కార్మిక జేఏసీ నాయకులు హెచ్చరించారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మె ఆదివారం 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు యాజమాన్యాలు పట్టించుకోవడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎవరెస్టు కంపెనీ యాజమాన్యం ఈపీఎఫ్ డబ్బులు గత ఐదు సంవత్సరాల నుండి చెల్లించలేదన్నారు. కంపెనీ యాజమాన్యాలు బెదిరింపులకు పాల్పడుతుందన్నారు. ఈనెల 20న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ లింగయ్య, కో-కన్వీనర్లు బోగే ఉపేందర్, అల్లూరి లోకేష్, జగజంపుల తిరుపతి, బాలేష్, సునీల్, వెంకటేశ్, పురుషోత్తం, కుమార్, సోహెల్, అశోక్ పాల్గొన్నారు.

చారిత్రాత్మకం సెప్టెంబర్ 17

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సెప్టెంబర్ 17 ఒక చారిత్రాత్మకమైన రోజని ప్రజల్లో సమైక్యతను స్ఫూర్తింపజేస్తుందని ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు సుంకరి రాజు అన్నారు. ఆదివారం తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఎస్పీ సురేష్ కుమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవలక్ష్మీ, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మహాత్మ గాంధీ, అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ భారతదేశంలో విలీనమైందని, నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందిందన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో శరవేగంగా ముందుకు దూసుకు వెళ్తుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు, పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణ, జడ్పీటీసీలు అరిగెల నాగేశ్వరరావు, కోవ అరుణ, ఎంపీపీలు అరిగెల మల్లికార్జున్, విమల బాయి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నస్పూర్ : ప్రజల కోసం తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. ఆదివారం తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవంలో భాగంగా సమీకత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ముందు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రాంతం భారతదేశంలో విలీనమైన రోజు అని గుర్తు చేశారు. ఆనాటి యోధుల త్యాగాలు, వీరోచిత పోరాటాల ఫలితంగా తెలంగాణ ప్రాంతం దేశంలో విలీనమైందన్నారు. ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు వార్ధా ప్రాజెక్టు ద్వారా సిర్పూర్, బెల్లంపల్లి నియోజకవర్గాలలోని పంట భూములకు సాగునీరు అందిస్తున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 0చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని చెన్నూర్ ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 1 లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్లు బి.రాహుల్, సబావత్ మోతిలాల్, డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ప్రవీణ్ కుమార్, జిల్లా శాఖల అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మందమర్రి

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కాంట్రాక్ట్ కార్మికులతో సమావేశం నిర్వహించి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్‌అలీ మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు ప్రతి నెల 8వ తేది లోపు చెల్లించాలని, 2, 3 నెలలకు ఒకసారి ఇచ్చే పద్ధతిని కాంట్రాక్టర్లు మానుకోవాలన్నారు. ఈ నెల 21న జీఎం కార్యాలయాల ఎదుట నిర్వహించే ధర్నా, 25న కొత్తగూడెంలో నిర్వహించే బహిరంగ సభకు కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక సంఘం మందమర్రి అధ్యక్షులు జెట్టి మల్లయ్య, పట్టణ సహాయ కార్యదర్శి ప్రభాకర్, సీపీఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజు, బండారి రాజేశం కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

బోథ్‌లో స్వచ్ఛతహీ సేవ పక్షోత్సవాలు

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలో స్వచ్చతహీ సేవ పక్షోత్సవాల్లో భాగంగా బస్టాండ్ ఆవరణలో పారిశుద్ధ్య, శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సర్పంచ్ సురేందర్ యాదవ్‌తో పాటు నాయకులు ఐకేపీ సిబ్బంది రోడ్లపై ఉన్న చెత్తను తొలగించారు. అనంతరం బోథ్‌లోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ సోలంకి రుక్మన్‌సింగ్, పంచాయతి కార్యదర్శి పొల్కం అంజయ్య, వీడీసీ అధ్యక్షులు గట్ల గంగాధర్, నాయకులు సోలంకి సత్యనారాయణ, గోవర్ధన్, గాజుల నందయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
ఆదిలాబాద్-నిర్మల్
సోమవారం | సెప్టెంబర్ 18, 2023 | www.navatelangana.com

విద్యార్థులు లక్ష్యసాధనతో ముందుకు సాగాలి

నవతెలంగాణ-ఉట్నూర్



విద్యార్థులు లక్ష్యసాధనతో ముందుకు సాగాలని మై డ్రీమ్స్ కం ట్రూ సొసైటీ వ్యవస్థాపకులు మాదాసు మధుకర్ అన్నారు. ఆదివారం స్థానిక ఎయిమ్ ఫర్ సేవ అనాథాశ్రమంలో సొసైటీ ఆధ్వర్యంలో పిల్లలందరికీ ఉచితంగా షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో హ్యాపీ జిందగీ అనే సేవ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు మోటివేషనల్ తరగతులు నిర్వహించడంతో పాటుగా ఉచితంగా నోట్ పుస్తకాలు, షూలను అందజేశారు. పిల్లలు ఎలాంటి అభద్రతాభావం లేకుండా ఉన్నత చదువుల్లో రాణించాలన్నారు. విద్యార్థులు ఒక టార్గెట్ ఎంచుకొని దానికి అనుగుణంగా చదువుకోవాలని, దానికి కావాల్సిన సహకారాన్ని తమ వంతుగా అందిస్తామని పిల్లలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు సాయి, నగేష్, దేవేందర్, దివ్య, మోతీరామ్ ఉన్నారు.

బీజేపీ మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీజేపీ వంద రోజుల్లో వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అరెల్లి మల్లేష్ మాదిగ కోరారు. ఆదివారం కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపట్టి మాట్లాడారు. ఎస్సీల వర్గీకరణ బిల్లును ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీల వర్గీకరణపైన ఎన్నో కమిషన్లు వేసిన కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాలో వర్గీకరణకు అనుకూలంగా సీడబ్ల్యూసీ సమావేశంలో తీర్మానం చేయాలని రాహుల్ గాంధీతో మల్లికార్జున్ ఖర్గేతో లేఖలు రాయించాలని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బారుకుంట సుభాష్, జిల్లా కార్యదర్శి ఆరేపల్లి గణేష్, జిల్లా నాయకులు ఈరగొల్ల శ్రీహరి, పసుల వేణు, దర్శనాల జైపాల్, జితేందర్, కడదారపు దేవిదాస్, అయింఢ్ల రాజేందర్, అడ్డికి సునీల్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-దిలావర్‌పూర్

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని

అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు సప్పల రవి మాట్లాడుతూ మామడ మండలం దిమ్మదుర్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడం అమానుషమైన చర్య అని, రాజ్యాంగాన్ని రచించి, యావత్ భారతదేశానికి దిశా నిర్దేశం చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో చిట్టి సుభాష్, సప్పల నర్సయ్య, హర్షవర్ధన్, కదం సంజీవ్, బొల్ల అరున్, కప్పకంటి వినాయక్ ఉన్నారు.

గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి



నవతెలంగాణ-లక్ష్మణచాంద

గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో రైతు వేదికలో వినాయక శాంతి కమిటి సమావేశం నిర్వహించారు. మండపాల వద్ద తగు రక్షణ చర్యలు చేపట్టాలని, అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు గురించి వివరించారు. సౌండ్ సిస్టం, డీజేలకు అనుమతి లేదని, డీజే నిర్వాహకులను బైండ్ ఓవర్ చేస్తామని వివరించారు. రక్షణ చర్యలు చేపట్టి వినాయక ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై నారాయణరెడ్డి, పోలీస్ సిబ్బంది సునీల్, అశోక్, గణేష్, వాహేద్, నాయకులు పడిగెల సురేష్, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు సాధించిన జిల్లా విద్యార్థిని



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ కళాశాలలో బీఏ పూర్తి చేసిన విద్యార్థిని ముండే రుమాతాయి విశ్వవిద్యాలయాల కొరకు నిర్వహించిన పీజీ ప్రవేశ పరీక్ష చరిత్ర విభాగంలో ఓబీసీ కేటగిరీలో జాతీయస్థాయిలో 9వ ర్యాంకు సాధించింది. అనంతరం తెలంగాణలో అత్యున్నత కేంద్రీయ విశ్వవిద్యాలయం అయిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు పొందారు. దీంతో ఆదివారం కళాశాల ప్రిన్సిపాల్ అనిత అభినందించారు. ఈ కళాశాల నుంచి హెచ్‌సీయూలో సీటు పొందడం ఇదే ప్రథమన్నారు. ఆమె ఈ విజయానికి కారణం కళాశాలలో అందుబాటులో ఉన్న లైబ్రరీ సౌకర్యం, వార్తాపత్రికలు, ఉత్తమ బోధన ప్రిన్సిపాల్ ప్రోత్సాహం తనకు ఎంతగానో తోడ్పడ్డాయి అని తెలిపారు. ఇదే స్ఫూర్తితో చరిత్రను తన ఆప్షనల్ సబ్జెక్టుగా ఎంచుకొని సివిల్స్ సాధిస్తానని ధీమా వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా విద్యార్థిని రూమాతోపాటు చరిత్ర అధ్యాపకులు పృథ్వీరాజ్, శంకర్‌లను ప్రిన్సిపాల్ అభినందిస్తూ రూమాను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో మిగతా విద్యార్థులు కూడా కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో సీటు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-నార్నూర్

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో కాంగ్రెస్ తలపెట్టిన విజయభేరీ బహిరంగ సభకు ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా బయలుదేరారు. జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. రాబోయే రోజుల్లో వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. బయలుదేరిన వారిలో పార్టీ నాయకులు, యూసఫ్ ఖాన్, మైనార్టీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ షేక్ సత్తార్, మడవి గోవింద్ రావ్, రాథోడ్ కార్తీక్ కుమార్, శాకిబ్‌ఖాన్, అడే మాణిక్‌రావు, రమేష్, నాందేవ్ ఉన్నారు.

కడెం : రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ భారీ బహిరంగ సభకు ఆదివారం మండలం నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. వచ్చే ఎన్నికల్లో ఆయా ప్రాంతాల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యాచరణ చేసేందుకు పార్టీ జాతీయ శ్రేణులు హాజరుకానున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు


నిర్మల్

నవతెలంగాణ-నిర్మల్

జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆదివారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, ప్రజలకు సమైక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అప్పటి ఉద్యమనేత, ఇప్పటి సీఎం కేసీఆర్ సారథ్యంలో 14 సంవత్సరాలు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం సాగునీటి, వ్యవసాయ, విద్య, వైద్య రంగాల్లో, మౌలిక సదుపాయాల కల్పనలో, సంక్షేమ పథకాల అమలులో దేశంలో అగ్రగామిగా నిలిచిందని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికీ చేరేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. రానున్నా రోజుల్లో తెలంగాణ రాష్ట్రం విద్యావైద్యం, వ్యవసాయ, సాగునీటి రంగాల్లో నెంబర్ వన్‌గా నిలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : ప్రతి ఒక్కరూ తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవంపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయంలో ఆదివారం వేడుకలను నిర్వహించారు. ముందుగా తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రాలకు పూల మాలలు అలంకరించి సాయుధ బలగాల గౌరవ వందనాల మధ్యన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హైదరాబాద్ రాష్ట్రం 1948 సెప్టెంబర్ 17న భారతదేశ యూనియన్‌లో విలీనమై 76 సంవత్సరాలు పూర్తి చేసుకొని తెలంగాణ రాష్ట్రం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రజలకు, విద్యార్థులకు ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ గురించి, రాష్ట్ర అవతరణకు ఎందరో మంది మహానుభావుల ప్రాణ త్యాగాల, జాతీయ సమైక్యతా దినోత్సవం గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి భక్త ప్రహ్లాద్, సీసీ దుర్గం శ్రీనివాస్, రిజర్వు ఇన్స్‌పెక్టర్లు నవీన్, టి.మురళి, డీసీఆర్బి, ఎస్‌బిటీ, ఐటీ కోర్, ఫింగర్ ప్రింట్స్, ఎస్సై అన్వర్ ఉల్ హక్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నార్నూర్ : మండలంలోని ముక్తాపూర్, గుంజాల, తాడిహత్నూర్ తదితర గ్రామాల్లో ఆదివారం తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ జాదవ్, ఉపసర్పంచ్ విష్ణు, మార్కెట్ కమిటీ సభ్యులు కోటగిరీ విశాల్, చకోర్ శివాజీ, గ్రామ పెద్దలు కుమ్ర న్యానేశ్వర్, భోజ్జు పటేల్,బాబు జాదవ్,కైలాష్,రాజు రాథోడ్, భీంరావ్,ఇరాలే గోపాల్, కేంద్రే గణపతి తదితరులు పాల్గొన్నారు.


ఆదిలాబాద్‌టౌన్


నార్నూర్

మోకాళ్లపై కూర్చొని అంగన్‌వాడీల నిరసన



నవతెలంగాణ-బాసర

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన నిరసన దీక్ష ఆదివారం ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు హెల్పర్లు మోకాళ్ల మీద కూర్చొని ఫ్లకార్డులు చేత పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల అధ్యక్షురాలు రజియా మాట్లాడుతూ గత ఏడు రోజులుగా నిరసన చేపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్‌వాడీలకు నెలకు రూ.26 వేల వేతనం, ఉద్యోగ భద్రత, ఇతర అలవెన్సులు కల్పించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ప్రేమలత, అరుణ, లక్ష్మి, సఖి, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

నార్నూర్ : తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని అంగన్‌వాడీలు పేర్కొన్నారు. ఆదివారం ఏడో రోజు సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో నృత్యాలు, వంట వార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 46 సంవత్సరాలకు పైగా ఐసీడీఎస్‌లో అంగన్‌వాడీ కేంద్రాల్లో వివిధ సేవలందిస్తున్న తమకు ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు కనీస రూ.26 వేల వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మెలో అంగన్‌వాడీలు జే పంచపూల, ఆర్.స్యామక, ఎ.కమల, ప్రేమాబాయి, జే.సుజాత, ఎ.జయశీలా, కే.లక్ష్మి, కే. ధృపతా పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ



నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని మత్తడిగూడ గ్రామ పంచాయతీలోని సుంగుగూడ గ్రామానికి చెందిన పంద్ర నాగు ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. ఆదివారం విషయం తెలుసుకున్న ఎంపీపీ పంద్రా జైవంత్‌రావ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. చనిపోయిన వారికి ఆదివాసీ సాంప్రదాయంగా నిర్వహించిన పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట గ్రామ పటేల్ సిడాం లచ్చు పటేల్, సిడాం సోనేరావు, లక్కారం ఉపసర్పంచ్ సత్తన్న, బీఆర్ఎస్ నాయకులు నవదీప్, గిరినాయక్, భగవంత్‌రావు, గ్రామస్తులు ఉన్నారు.

నేడు గోపాలకృష్ణ మఠంలోమట్టి విగ్రహాల పంపిణీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, వైద్యశాఖాధికారి నరేందర్ రాథోడ్‌లను ఆదివారం కలిసి మట్టి విగ్రహాలను అందజేశారు. సోమవారం గోపాలకృష్ణ మఠంలో జరిగే ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు ఈర్ల సత్యనారాయణ, సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని సూచించారు. గత కొన్ని సంవత్సరాలుగా సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను జిల్లా ప్రజలకు భక్తులకు రామచంద్ర గోపాలకృష్ణ మఠంలో మట్టి గణపతి విగ్రలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. పట్టణ ప్రజలు సోమవారం ఉదయం వచ్చి మట్టి గణపతి విగ్రహాన్ని తీసుకెళ్లి పూజించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి కొరెడ్డి పార్థసారథి, వైద్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బండారి కృష్ణా, హనుమండ్లు యాదవ్, ప్రధాన కార్యదర్శి గేడం మహదేవ్, ఉపాదక్షులు రేనికుంట్ల రవీందర్, బారడి లచ్చు, బండారి దేవన్న పాల్గొన్నారు.

దుర్గం ట్రస్ట్ ఆధ్వర్యంలో...

పర్యావరణ పరిరక్షణకు గానూ ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించాలని దుర్గం ట్రస్ట్ చైర్మెన్ దుర్గం శేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినాయక చవితిని పురస్కరించుకుని దుర్గం ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ చేపట్టనున్నట్టు తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద విగ్రహాల పంపిణీ ఉంటుందని తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ముందుగా విప్, కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే, అధికారులు, ప్రజాప్రతినిధులు అమర వీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ప్రసంగించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే, అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా చేతి కులవృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే జోగు రామన్న, అదనపు కలెక్టర్లు ఖుష్బు గుప్త, శ్యామలదేవి, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతో, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ జహీర్ రంజాని, ఆర్డీఓ స్రవంతి, డీఎస్పీ ఉమేందర్, పోలీస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : మండలంలోని చామన్‌పల్లి గ్రామంలో ఆదివారం విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వకర్మ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు కొమ్మోజీ రమణ మాట్లడుతూ కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 వ తేదీని విశ్వకర్మ జయంతిగా గుర్తించడం, చేతి వృత్తులు, సాంప్రదాయ కళాకారుల జీవనోపాధి అవకాశాలు పెంపొందించడానికి ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభించడం హర్షించదగిన విషయమని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు బ్రహ్మయ్య, గంగాధర్, సాయిరాం, నగేష్, స్వామి, నరేష్, వినోద్, రాజశేఖర్, తిరుమలేష్ పాల్గొన్నారు.

బాసర : మండల కేంద్రంలో ఆదివారం విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వకర్మ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు యోగేష్, ప్రధాన కార్యదర్శి పెద్ద లింగం, సత్యనారాయణ, లింగం సందీప్, రమేష్, శ్రీనివాస్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కుభీర్ : మండల కేంద్రంతో పాటు పార్డి(బి) సొనారి, మలేగాం గ్రామంలో ఆదివారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గాయత్రిదేవి చిత్రపటాలకు పూజలు చేసి, గ్రామంల్లోని విశ్వకర్మ సంఘం అధ్యక్షులు జెండాలను ఎగురవేసి మాట్లాడారు. విశ్వకర్మలు అన్ని రంగల్లో అభివృద్ధి చెందేలా కృషి చేయాలని తెలిపారు. అనంతరం పార్డి(బి) గ్రామంలో నూతనంగా విశ్వకర్మ యువజన సంఘాన్ని ఎన్నుకున్నారు. గ్రామ యూత్ అధ్యక్షుడిగా మీసాల నవీన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు మీరా విజయ్ కుమార్, తూము పుష్పాలత రాజేశ్వర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనిల్ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు పుప్పాల పీరాజి, మండల విశ్వకర్మ మండల అధ్యక్షుడు లింబాద్రి, లక్ష్మణ్ నారాయణ, లక్ష్మీకాంత్, చంద్రకాంత్, వి.మోహన్, రాజన్న గ్రామస్తులు ఉన్నారు.

దిలావర్‌పూర్ : మండల కేంద్రంలోని విశ్వకర్మ సంఘ భవనంలో ఆదివారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వకర్మల ఆరాధ్య దైవానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘ నాయకులు నాగరాజు, ముత్యం, గంగాధర్, దాము, పండరి, రాజు, గంగాధర్, బ్రహ్మయ్య శ్రీనివాస్ పాల్గొన్నారు.


ఆదిలాబాద్‌టౌన్


లక్ష్మణచాంద


బాసర


కుభీర్

నవతెలంగాణ
కుమురంభీం ఆసిఫాబాద్
సోమవారం | సెప్టెంబర్ 18, 2023 | www.navatelangana.com

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం సీఐ శ్రీనివాస్, ఎస్సై సాగర్ గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వినాయక మండపాల కమిటీ సభ్యులు తొమ్మిది రోజులు నిర్వహించే గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించి ముగింపు వేడుకల సందర్భంగా పోలీస్ శాఖ సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆయా మండపాల నిర్వాహకులు గణేష్ శోభాయాత్రను శాంతియుతంగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న పోలీసులను సంప్రదించాలని వారు కోరారు.

అనుమానాస్పద మృతదేహం లభ్యం

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్



అరేగుడా మామిడి చెరువులో ఆదివారం అనుమానాస్పదస్థితిలో మృతదేహం లభ్యమైనట్టు ఈజ్‌గా ఎస్సై రామన్ కుమార్ తెలిపారు. మొదట గుర్తు తెలియని మృతదేహంగా భావించగా ప్రాథమిక విచారణలో భీమిని మండలం చిన్నగూడ్‌పేట్ గ్రామానికి చెందిన ముదిగిరి భీరయ్య(35)గా గుర్తించారు. బీరయ్య మృతుని తమ్ముడు ముదిగిరి ఐలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతునిభార్య దేవక్క, బామ్మర్ది పర్వతాలు, మామ శంకర్‌లపై సెక్షన్ 302 కింద కేసు నమోదు చేసినట్టు ఎస్సై రామన్ కుమార్ తెలిపారు.

నేటి శిల్పులకు విశ్వకర్మ ఆదర్శప్రాయుడు

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నేటి శిల్పులకు విశ్వకర్మ ఆదర్శప్రాయుడానికి జిల్లా కలెక్టర్ బొర్కాడే హేమంత్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావుతో కలిసి పూలమాలవేసి నివాళ్లు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ జయంతిని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన నిర్వహిస్తామన్నారు. పరిశ్రమలు ఉన్న ప్రాంతాల్లో వేడుకలు అంబరాన్నంటేలా సాగుతాయన్నారు. పనిముట్లు అందుబాటులో లేని సమయంలో విశ్వకర్మ ఎన్నో అద్భుతాలు ఇంజనీరింగ్‌లో చేశారన్నారు. ఆనాటి ఆయన శిల్పకళ నేటికీ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. నేటి శిల్పులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీడీఓ రమాదేవి, డీపీఓ సురేందర్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, విశ్వకర్మ సంఘం గౌరవాధ్యక్షుడు తుమోజు సురేష్ చారి, రాష్ట్ర నాయకులు శ్రీమంతుల వేణుగోపాల్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరామోజు భాస్కర చారి, బట్టుపల్లి అశోక్ చారి, మండల అధ్యక్షుడు రాధాకృష్ణ చారి, నాయకులు వెంకటేష్, వెంకటయ్య రాజశేఖర్, సంజీవ్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మె కాలపు ఒప్పందాన్ని అమలుచేయాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్



నవతెలంగాణ-రెబ్బెన

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న 50 వేల గ్రామ పంచాయతీ కార్మికులకు సమ్మెకాలంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇచ్చిన హామీలను అమలుచేయాలని, లేనిపక్షంలో అక్టోబర్ నుంచి నిరవధిక సమ్మెలోకి దిగుతామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ డిమాండ్ చేశారు. గత జూలై, ఆగస్టు నెలలో 34 రోజులు సమ్మె చేయడం జరిగిందన్నారు. సమ్మె కాలంలో మంత్రి దయాకర్‌రావు చర్చలు జరిపి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, అప్పుడు గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెను తాత్కాలికంగా విరమించడం జరిగిందన్నారు. కానీ నేటి వరకు ఒక్క హామీని కూడా అమలుచేయడం లేదన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి గ్రామ పంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం, తదితర హక్కుల సాధన కోసం 34 రోజులు సమ్మె చేయడం జరిగిందని, సమ్మె కాలంలో చర్చల్లో భాగంగా మంత్రి దయాకర్‌రావు గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ నాయకులు రత్నం దేవాజీ, గోగర్ల శంకర్, సునీల్, ప్రవీన్, కిరణ్ పాల్గొన్నారు.

యువతకు నిరుద్యోగ భృతి ప్రభుత్వం ఇవ్వాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమయ్యాయన్నారు. బీజేపీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఒక ఉద్యోగం కూడా భర్తీ చేయలేదన్నారు. ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చకుంటే రానున్న రోజుల్లో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం వాంకిడి మండల కమిటీ ఎన్నుకున్నారు. డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు దుర్గం నిఖిల్, మండల ఉపాధ్యక్షులు జాడి తిరుపతి, కిరణ్, మండల కార్యదర్శి వడ్లూరి శ్రీకాంత్, మండల సహాయ కార్యదర్శులుగా ఇగురపు సునీల్, వడ్లురి వెంకటేష్, మండల కమిటీ సభ్యులు శ్రీకాంత్, భీంరావ్‌ను ఎన్నుకున్నారు.

మోసపూరిత కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

వర్తకులకు మున్సిపల్ కమీషనర్ సురేందర్ పేరుతో వస్తున్న మోసపూరిత కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని పంచాయితీ కార్యదర్శి వంశీకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లైసెన్స్ ఫీ ఫోన్ పే ద్వారా చెల్లించాలని, లేని పక్షంలో జరిమానతో పాటు లైసెన్స్ రద్దు చేస్తామని 7070028414 నెంబర్‌తో కాల్స్ వస్తే తమ దృష్టికి వచ్చిందన్నారు. వ్యాపారులకు ప్రతి విషయం పత్రికల ద్వారా తెలియజేస్తామన్నారు. ఎటువంటి కాల్స్‌ను నమ్మవద్దని సూచించారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

నవతెలంగాణ-బెజ్జూర్



మండలంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఉమ్మెర బాలకృష్ణ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1947, ఆగస్టు 15న బ్రిటీష్ వారి పాలన అంతమై భారత దేశమంతటా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నారు. కానీ దేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయిందన్నారు. అప్పటి వరకు బ్రిటీష్ వారికి సామంతుడిగా ఉన్న హైదరాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తాను కూడా స్వతంత్రుడిని అయ్యానని, ప్రకటించుకున్నాడని పేర్కొన్నారు. కానీ సంస్థానంలోని ప్రజలు తాము భారతదేశంలో కలవాలని కోరుకున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు మండల ప్రధాన కార్యదర్శి సాపవత్ భిక్షపతి, సింగిల్‌విండో డైరెక్టర్ తేల బాబు, ఆదివాసీ మండల అధ్యక్షుడు మిత్రం రాజారాం, మాజీ వైస్ ఎంపీపీ తాళ్ల రామయ్య, మాజీ సర్పంచ్ గూడా రాకేష్, బెనికి శ్యాంసుందర్, నికాడి శ్రీనివాస్, నెల్లి మహేష్, సండె సుధాకర్, చౌదరి ఇస్తారి, బాల్నే సంతోష్, సిడాం రమేష్, మెరుగు బాపు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ : సెప్టెంబర్ 17 వేడుకలు జిల్లా కేంద్రంలోని వివేకానంద చౌక్‌లో స్వాతంత్ర అమృతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయంత్, బీసీ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కోట వెంకన్న, సరస్వతి శిశు మందిర్ ప్రధానాచార్యులు గుండేటి కోటేశ్వరరావు, కొడిపాక వేణుగోపాల్, నాగుల శ్రీనివాస్, భోగ మధుకర్ పాల్గొన్నారు.



కాగజ్‌నగర్ రూరల్ : బీజేపీ విమోచన దినం

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో సెప్టెంబర్ 17 విలీన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కర్ణగౌడ్, నాయకులు శ్రీరాములు, వెంకన్న, మధుసూదన్‌గౌడ్, కిష్టయ్య, సదానందం, రమేష్, నరసయ్య, రేవయ్య పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ రూరల్ : సెప్టెంబర్ 17ను వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం విమోచన, సమైక్యత దినోత్సవంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు జాతీయ జెండా ఎగురవేసి సమైక్యత దినోత్సవం నిర్వహించారు. అనంతరం తెలంగాణ పోరాటంలో అమరులైన అమరవీరులకు నివాళ్లు అర్పించించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యాలయం, రాజీవ్ గాంధీ చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్వాయి హరీష్ బాబు ఆధ్వర్యంలో హరీష్ నివాసం, సర్ సిల్క్, ప్రజాకార్యాలయం, రాజీవ్ గాంధీ చౌరస్తా, బాలాజీనగర్, నౌగాంబస్తీలో జాతీయ జెండాను ఆవిష్కరించి విమోచన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్ కుమార్, బీఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు వివి ప్రసాద్, కౌన్సిలర్లు బిఆర్ఎస్ నాయకులు, బీజేపీ నాయకులు కొంగ సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల విశ్వేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళం వెంకటేశం, అసెంబ్లీ కన్వీనర్ వీరభద్ర చారి, పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

- బీఎంపీ జిల్లా అధ్యక్షుడు భుక్యా రాజునాయక్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



అంగన్‌వాడీల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని బహుజన ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు భూక్య రాజు నాయక్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీ నుండి అంగన్వాడి వర్కర్లు డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వ పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఆదివాసి ప్రాంతాల్లో అంగన్వాడీలు చేస్తున్న సేవలు ఎంతో విలువైనవన్నారు. అటువంటి అంగన్వాడీలు సమస్యల పరిష్కారం కోసం రోడ్ ఎక్కడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనం అన్నారు. అంగన్వాడీలకు అండగా ఉండి పోరాటం చేస్తామని భరోసా ఇచ్చారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, అంగన్‌వాడీలు ఉద్యోగులు వనిత, అంజలి, సరోజిని, కల్పన, సంగీత పాల్గొన్నారు.



రెబ్బెన : నోటికి గంతలకు కట్టుకుని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

నల్లబ్యాడ్జీలతో అంగన్‌వాడీల నిరసన

రెబ్బెన : మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు 7వ రోజు ఆదివారం సమ్మె శిబిరంలో ముఖానికి నల్లబ్యాడ్జీలు ధరించి అంగన్‌వాడీ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. వెంటనే అంగన్‌వాడీ టీచర్లను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా గుర్తించి కనీస వసతులు కల్పించాలని గత వారం రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అంతకుముందు అధికారుల వేధింపులకు మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఉట్నూర్ అంగన్‌వాడీ ఆయా రాంబాయి ఆత్మకు శాంతి కలగాలని ఐదు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. రాంబాయి ఆత్మహత్యకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించి ఆమె కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు సీఐటీయూ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ ఓదెలు అంగన్‌వాడీ టీచర్లు చేస్తున్న సమ్మెకు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి రాజేశ్వరి, మంజుల, శ్యామల, మల్లీశ్వరి, తిరుపతమ్మ స్వప్న, సుశ్మ, చంద్రకళ, బాలమ్మ పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-సిర్పూర్(టి)



గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కౌటాల సీఐ సాదిక్‌పాషా, ఎస్సై దీకొండ రమేష్ అన్నారు. ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో గణేష్ మండపాల నిర్వాహకులతో, ప్రజా ప్రతినిధులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 28 వరకు నిర్వహించే గణేష్ ఉత్సవాలను భక్తులకు, ఇతర మతస్తులకు ఇబ్బంది కలుగకుండా ఆనందంగా నిర్వహించుకోవాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ సౌకర్యం కోసం విద్యుత్ శాఖ అనుమతి, మీసేవాలో ఆన్‌లైన్ ద్వారా తమ పూర్తి వివరాలను నమోదుచేసుకొని దీనికి సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని పోలీస్‌స్టేషన్‌లో అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై రాములు, హెడ్ కానిస్టేబుల్ సుభాష్, ఉప సర్పంచ్ తోట మహేష్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ సత్యనారాయణ, విక్రమ్, అఖిల్, అశోక్, రషీద్, సర్పంచ్ పిప్రె ప్రభాకర్ పాల్గొన్నారు.

కౌటాల : వినాయక విగ్రహాలను ప్రతిష్టించే మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సీఐ సాదిక్‌పాషా అన్నారు. ఆదివారం ఎస్సై మధూకర్‌తో కలిసి మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో వినాయక మండపాల నిర్వాహకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండపాల వద్ద విద్యుత్ తీగలు ఇష్టారీతిన కాకుండా తప్పకుండా జాగ్రత్తలు పాటించాలని, ఇతర కులాలను కించపరిచే విధంగా పాటలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించొద్దన్నారు. మండపాల వద్ద సభ్యులు ఆధ్యాత్మికతతో ఉండాలని, పేకాట, మట్కా, ఆన్‌లైన్ జూదం లాంటివి ఆడినట్టయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని, ప్రతి వినాయక మండపం వద్ద నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు. మండపాల నిర్వాహకులు తప్పకుండా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రెబ్బెన : గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సీఐ అల్లం నరేందర్ అన్నారు. ఆదివారం గణేష్ ఉత్సవాలపై నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. వినాయక మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ అనుమతి పొందాలని, మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వినాయక చవితి, నవరాత్రులు శోభాయాత్ర ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సీఐ నిర్వాహకులకు తెలిపారు. ఈ సందర్భంగా వినాయక మండలపాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి ఇబ్బందులున్నా డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన, నిబంధనలు అతిక్రమించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఈనెల 28న గణేష్ నిమజ్జనం వేడుకలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈనెల 28న జిల్లా కేంద్రంలో నిమజ్జన వేడుకలు నిర్వహించాలని భార్గవ అర్చక సమాఖ్య అధ్యక్షుడు శిరీష్ శర్మ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కేశవనాథ్ ఆలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని గణేష్ మండపాల్లో ఏర్పాటు చేయనున్న వినాయకులను ఈనెల 28న నిమజ్జనం చేసేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రతి మండప నిర్వహకులు ఈ విషయాన్ని గుర్తించి దానికి అనుగుణంగా కార్యక్రమాలు రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నరేష్ శర్మ, విజయ్ కుమార్, మురళీధర్ పాల్గొన్నారు.

విజయభేరికి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విజయభేరి సభకు జిల్లా శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. జిల్లా కేంద్రంలో ఆసిఫాబాద్ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులుగా బరిలో ఉన్న శ్యాం నాయక్, రాథోడ్ గణేష్, మరుసుకోల సరస్వతిలు విడివిడిగా ప్రత్యేకంగా జిల్లా కేంద్రంలో ర్యాలీలు నిర్వహించి సభకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రానుందన్నారు. తుక్కుగూడ సభ దానికి నాందిగా నిలువనుందన్నారు. హైదరాబాద్ బయలుదేరిన వారిలో నాయకులు చరణ్, నిజాం, ఆసిఫ్ వెళ్లారు.

చెస్ క్రీడతో మేధాశక్తి పెరుగుతుంది

- జిల్లా జడ్పీ చైర్పర్సన్ కోవలక్ష్మి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

చెస్ క్రీడతో విద్యార్థుల్లో బుద్ధి బలం పెరుగుతుందని జిల్లా జడ్పీ చైర్పర్సన్ కోవలక్ష్మి తెలిపారు. అర్జున్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెస్ క్రీడ తెలివితో ఆడాల్సిన ఆట అన్నారు. యువతీ, యువకులు శిక్షణ పొంది క్రీడలో ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జిల్లా కేంద్రంలో శిక్షణ శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. అర్జున్ అకాడమీ అధ్యక్షులు ఫౌండర్ కోట సుధాకర్ మాట్లాడుతూ జిల్లాలో యువతీ యువకులకు చెస్ క్రీడల పట్ల అవగాహన కలగాలని, గోలేటిలో రాష్ట్రస్థాయి టోర్నమెంట్స్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓపెన్ టు ఆల్ సరస్వతి శిశు మందిర్ స్కూల్‌లో పోటీలు నిర్వహించి ప్రశంస పత్రాలు అవార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పోటీలు విద్యార్థులకు జ్ఞాపకశక్తి పట్టుదల ఏకాగ్రత పెంచుకుంటూ చదువులో అత్యధిక మార్కులు సంపాదించుకొనే అవకాశాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. శిక్షణ శిబిరంలో ఇప్పటికే 90 మంది పేర్లు నమోదు చేసుకున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు స్వరూప రాణి, రాజేంద్రప్రసాద్, జడ్పీటీసీ అరిగేల నాగేశ్వరరావు, సింగల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, డైరెక్టర్ శ్రీమతి స్వాతి, చెస్ జిల్లా కార్యదర్శి కుందారపు శంకరమ్మ, ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ, ప్రవీణ్‌గౌడ్, అర్చన, కోటేశ్వరరావు, లలిత, కొమురయ్య, రాకేష్, కిరణ్ పాల్గొన్నారు.

జల్సా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకొని ఈ నెల 23వ తేదీన శనివారం నిర్వహించనున్న జల్సా కార్యక్రమానికి ముస్లింలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని సింగల్ విండో చైర్మన్ అలీ బీన్ అహ్మద్, ముస్లిం ప్రతినిధులు అబ్దుల్లా బిన్ అహ్మద్, అబ్దుల్ రహమాన్, అహమద్ బిన్ అబ్దుల్లా, ఖలీద్ యాఫై, మీర్ తాహెర్ అలీలు కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఏ రోజ్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జల్సాకు సంబంధించిన పోస్టర్‌లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ పండుగ నేపథ్యంలో జల్సా కార్యక్రమంలో మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర, జీవన విధానంపై మౌలానాలు ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఈ జల్సా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మౌలానా జాఫర్ పాషా , మౌలానా అహమదుల్లా నిసార్‌లు హాజరవుతారని తెలిపారు. 23 తేదీన స్థానిక ఏ రోజ్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సాయంత్రం 6 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. ముస్లిం సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో తరలివచ్చి జల్సా కార్యక్రమానికి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ నిసార్, ఎండీ అహ్మద్, సిరాజ్ ఉల్ హక్, సలీం బేగ్, అబ్దుల్ హకీం, సాజిద్ ఖాన్, మున్వర్ పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు



నవతెలంగాణ-బెజ్జూర్

మండల కేంద్రంలోని శ్రీరంగనాయక దేవాలయ ప్రాంగణంలోని శ్రీమద్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం విశ్వకర్మ యజ్ఞ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సంస్కృతి, సాంప్రదాయాల మధ్య పూజలు నిర్వహించి విరాట్ విశ్వకర్మ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ప్రత్యేక పూజలు, గణపతి పూజలు, అభిషేకం, హోమాది కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఏలేశ్వరం పురుషోత్తమ చారి విశ్వకర్మ జెండాను ఎగరవేశారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చాకటి బ్రహ్మయ్య, ఏలేశ్వరం శ్రీకాంత్, శ్రీరామ్‌మోహన్, ఏలేశ్వరం వెంకటయ్య, ఎర్రోజు అనంతచారి, శ్రీనివాస్, సత్యనారాయణ, సుంకరి రమేష్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

నవతెలంగాణ-తాండూర్

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. ఆదివారం తాండూర్ అభినవ సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత దెబ్బతింటే మానవాళి మనుగడ ప్రశ్నార్థకామవుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గ్రామపంచాయతీల్లో చెట్లను నాటి వాటిని సంరక్షించాలన్నారు. జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి గాంధీ విగ్రహం నుండి పోచమ్మ టెంపుల్ వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నిరంజన్ గుప్తా, జడ్పీటీసీ బానయ్య, ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, ఆలయ కమిటీ చైర్మెన్ మాసాడి శ్రీదేవి, బోయపల్లి సర్పంచ్ భీమ సునీత, ఉపసర్పంచ్ రౌతు వెంకటేశం, తాండూర్ సర్పంచ్ నవీన్‌కుమార్. అభినవ సేవా సంస్థ అధ్యక్షులు సంతోష్ పాల్గొన్నారు.

సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-జన్నారం



హైదరాబాద్‌లోని తుక్కుగూడలో నిర్వహించే సోనియాగాంధీ బహిరంగ సభకు జన్నారం మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎఐసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడమ బొజ్జు, జిల్లా నాయకులు ఏనుగు సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి తేవడానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కార్యకర్తలు గ్రామ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు తెలపాలన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పసియుల్లా, మాజీ ఎంపీపీ మచ్చ శంకరయ్య, దాముఖ కరుణాకర్, రాజన్న సంతోష్ పాల్గొన్నారు.

మూఢనమ్మకాలపై పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కళాజాత

నవతెలంగాణ-తాండూర్

బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో భీమిని, వెన్నెల పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మూఢ నమ్మకాలపై శనివారం రాత్రి కళాబందం కళాజాత నిర్వహించారు. నెన్నెలా మండలంలోని నందులపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐ రాజ్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు. చేతబడి, ఆత్మహత్యలు, గంజాయి మత్తు పదార్ధాలు మాదకద్రవ్యాలు, వాహనా ప్రమాదలు సైబర్ క్రైం, గణేష్ పండుగ ఎన్నికల నిర్వహణ వంటి అంశాలపైన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంకి బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నందులపల్లి గ్రామంలో మంత్రాల నేపథంతో ఫిర్యాదులు వస్తున్నందువల్లనే నందులపల్లెలో మూఢనమ్మకాలపై కళాజాత కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చేతబడి లాంటి మూఢనమ్మకాలు నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్సై శ్యామ్ పటేల్ పాల్గొన్నారు.

గుండాయిజాన్ని ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి



నవతెలంగాణ-తాండూర్

బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య గుండాయి జాన్ని ప్రోత్సహిస్తున్నారని సీపీఐ(ఎం) మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి ఆరోపించారు. ఆదివారం బెల్లంపల్లి క్యాంప్ ఆఫీస్ ముందు జరిగిన అంగన్‌వాడీ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నా ఆయన బెల్లంపల్లి క్యాంప్ ఆఫీస్ ముందు జరిగిన సంఘటనపై మాట్లాడారు. ఈ నెల 11 నుంచి అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించి ఐసీడీఎస్‌ను బలోపేతం చేయడానికి అవసరమైన నిధులు కేటాయించేల ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు వినతి పత్రం సమర్పించాడానికి వెళ్లిన సీఐటీయూ యూనియన్ నాయకులు అంగన్‌వాడీ కార్యకర్తలపై ఎమ్మెల్యే అనుచరులు దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. అంగన్‌వాడీలు సీపీఐ(ఎం) నాయకులపై ఎమ్మెల్యే అనుచరులు అసభ్య పదజాలంతో మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య గుండాయిజన్ని ప్రోత్సహిస్తున్నాడని ప్రజలు ఆగ్రహించిన రోజు పరిస్థితులు అర్థం అవుతాయని తెలిపారు. బెల్లంపల్లి కమ్యూనిస్టులను మూడు ఈకల ఎర్రజెండా వారు అని అభివర్ణించడం ఎంతవరకు సమంజసం ఉన్నారు. బెల్లంపల్లి కమ్యూనిస్టుల పురిటిగడ్డగా అభివర్ణించారు. కమ్యూనిస్టులు కన్నెర చేసిన రోజు గుండాయి జానికి కాలం చెల్లుతుందన్నారు. రాజకీయంలో పదవులు శాశ్వతం కాదని ప్రజలే శాశ్వతమన్నారు. ప్రజలు ఆగ్రహిస్తే ఎలాంటి పరిస్థితులైన తారుమారవుతాయని తెలిపారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నాయ్య దురుసు ప్రవర్తనకు కాలమే సమాధానం చెబుతుందన్నారు. యూనియన్ నాయకులను అంగన్‌వాడీల పట్ల దురుసుగా ప్రవర్తించిన కౌన్సిలర్స్ వెంటనే క్షమాపణ చెప్పాలంటూ అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు.

సమైక్య భారతాభివృద్ధిలో తెలంగాణ కీలకపాత్ర



నవతెలంగాణ-నస్పూర్

ఒకప్పుడు సంస్థానంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం స్వతంత్ర భారత దేశంలో విలీనమై నేడు ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి, సమైక్య భారతాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ డాక్టర్ జే.ఆల్విన్ పేర్కొన్నారు. సింగరేణి భవన్‌లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎం.సురేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ భారతదేశ ప్రగతిలో తెలంగాణ రాష్ట్రం వ్యవసాయం ఐటి తదితర రంగాల్లో తన వంతు సహకారం అందిస్తు జాతీయ స్థాయిలో నెంబర్ వన్‌గా ఉంటోందని, అలాగే సింగరేణి సంస్థ తగినంత బొగ్గు ఉత్పత్తి, థర్మల్ విద్యుత్ ద్వారా రాష్ట్ర ప్రగతికి సహకారం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఎన్.భాస్కర్, డీజీఎంలు ప్రదీప్ కుమార్, విజయేందర్‌రెడ్డి, తాడబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట ఉద్రిక్తత

- సొమ్మసిల్లి పడిపోయిన అంగన్‌వాడీ ఆయా
- సీపీఐ(ఎం) నాయకుల అరెస్టును అడ్డుకున్న అంగన్వాడీలు

నవతెలంగాణ-తాండూర్

అంగన్‌వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది. 8వ రోజు శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు, సీపీఐ(ఎం) నాయకులతో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అనుచరులు దురుసుగా ప్రవర్తించారు. దీంతో అంగన్‌వాడీలు, సీపీఐ(ఎం) నాయకులకు ఎమ్మెల్యే అనుచరులకు మద్య వాగ్వివాధం చోటుచేసుకుంది. తాము చాలి చాలని వేతనాలతో పనిచేస్తున్నామని తమకు పే స్కేల్ వర్తింపజేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని పెన్షన్ వర్తించే విధంగా ప్రభుత్వ దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు. సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకులతో ఎమ్మెల్యే అనుచరులు వాగ్వివాదంలో చొక్క పట్టుకునేందుకు ప్రయత్నించగా తోపులాట జరిగింది. ఈ ఆందోళనలో బెల్లంపల్లి బూడిది గడ్డ బస్తికి చెందిన పోచమ్మ అనే ఆయా సొమ్మసిల్లి పడిపోవడంతో ఆమెను బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆందోళనలను విరమింప



తాండూర్ : బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు



జన్నారంలో..

చేయడానికి పోలీసులు సీపీఐ(ఎం) నాయకులను అరెస్టు చేయడానికి ప్రయత్నించగా అంగన్‌వాడీ టీచర్లు చుట్టుముట్టి అడ్డుకున్నారు. బెల్లంపల్లి ఏసీపీ సదయ్య సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనను వారించారు.



జన్నారం : అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మంచిర్యాల జిల్లా కార్యదర్శి తోకల సరస్వతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 6 రోజులుగా నిరవధిక దీక్ష చేస్తున్న అంగన్వాడీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కనీసం వారికి రూ.26 వేల వేతనం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించేంత వరకు తమ నిరవధిక దీక్షను కొనసాగిస్తామన్నారు. చాలీచాలని వేతనాలతో తమ కుటుంబాలను వెల్లదీనుకుంటున్నామన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. మండల అంగన్వాడీలు నస్రీమ జమున, కృపా లక్ష్మి పాల్గొన్నారు.

సాయుధ పోరాట యోధుల స్ఫూర్తితో ఉద్యమించాలి

నవతెలంగాణ-తాండూర్

ఈ రోజు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఎంసీపీఐ(యు) పార్టీ కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల సంస్మరణ సభ జిల్లా కార్యదర్శి సబ్బని కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భారతదేశంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సువర్ణాక్షరాలతో లిఖించ దగ్గదని ఈ పోరాటంలో 4500ల మంది కమ్యూనిస్టులతోపాటు ప్రజలు ప్రాణ త్యాగాలు చేశారని తెలియజేశారు. పదివేల ఎకరాల భూమి ప్రజలకు పంపిణీ చేశారనితెలిపారు. 3వేల గ్రామాలు విముక్తి చేయబడ్డాయన్నారు. ఆనాటి కమ్యూనిస్టు భావాజాలం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. రైతాంగ సాయుధ పోరాట యోధుల స్ఫూర్తితో సమస్యల సాధనపై



తాండూర్‌లో..

ఉద్యమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, ఎఐఎఫ్డిఎస్ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, అరుణ్, ఆకాష్, కొమురయ్య పాల్గొన్నారు.



జన్నారంలో..

జన్నారం : నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందిన దినోత్సవం సందర్భంగా జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఎంపీటీసీ దర్శనాల వెంకటస్వామి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నియంతృత్వ పాలనకు చరమగీతం పాడి, తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అందించిన అమరవీరులకు జోహర్లు అన్నారు. అన్ని గ్రామాల్లో జాతీయ జెండాలు ఆవిష్కరించి నేటి రోజును ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఆవిష్కరణ కార్యక్రమంలో నాడెం శ్రీనివాస్ యుగంధర్ వెంకటరత్నం, శంకర్, గోవింద్, మల్లికార్జున్ మాజీ ఎంపీటీసీ, భూమయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ పనులకు భూమి పూజ



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

క్యాతనపల్లి మున్సిపాలిటీ శ్రీనివాస గార్డెన్స్ నుంచి గాంధారి మైసమ్మ ఆలయం వరకు 22 కోట్ల నిధులతో ఆదివారం ప్రభుత్వ విప్ బాల్క సుమన్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఉత్తర తెలంగాణలో ఎక్కడ లేనివిధంగా రూ.50 కోట్లతో 250 ఎకరాల్లో గాంధారి వనంలో కేసీఆర్ అర్బన్ పార్క్ నిర్మిస్తున్నామని తెలిపారు. 50 ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులతో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్న గత పాలకులు పట్టించుకోలేదని మండిపడ్డారు. 7,8,9,10 వార్డులలో రెండవ విడత మిషన్ భగీరథలో భాగంగా రూ.30 కోట్లతో ముల్కల్ల పంప్ హౌస్ నుంచి త్రాగునీరు అందించడానికి ప్రతిపాదనలు పంపామని ఈ నాలుగు వార్డులకు స్పెషల్ డెవలప్మెంట్ నిధుల నుంచి రూ.2 కోట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. అలాగే పట్టణంలో ఓపెన్ జిమ్స్, పార్క్స్, విద్యుత్, బతుకమ్మ గ్రౌండ్స్, కమ్యూనిటీ భవనాలు అంతర్గత సిమెంట్ రోడ్లు నిర్మిస్తామని అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన బ్లూ ప్రింట్ తయారు చేస్తామని ఉత్తర తెలంగాణలో ఎక్కడ లేనివిధంగా రూ.50 కోట్లతో 250 ఎకరాల్లో గాంధారి వనంలో కేసీఆర్ అర్బన్ పార్క్ నిర్మిస్తున్నామని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానన్నా ప్రతిపక్ష నాయకులకు కనీస అవగాహన కూడా లేదని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్, బీజేపీలు రెండు తోడు దొంగలు చెన్నూరు నియోజకవర్గానికి కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోగా సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు బ్లాక్లలను మోడీ అదానికి కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ నాయక్, అడిషనల్ కలెక్టర్ రాహుల్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రవీణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



నవతెలంగాణ-కాసిపేట

మండలంలో బీఆర్ఎస్ నుంచి భారీగా కాంగ్రెస్ చేరినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ పేర్కొన్నారు. మండలంలోని మామిడి గూడెం గ్రామ పంచాయతీలోని లంబాడి తండా, కొమ్ముగూడెంలోని బీఆర్ఎస్‌కు చెందిన గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు సుమారు 150 మంది శనివారం రాత్రి కాంగ్రెస్‌లో చేరినట్లు అయన తెలిపారు. బీఆర్ఎస్‌పై విరక్తి చెంది కాంగ్రెస్‌పై అభిమానంతో చేరినట్లు, మాజీ మంత్రి గడ్డం వినోద్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తే అభివృద్ధి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రావణ్, నాగవత్ రాము, గొనె శ్రీకాంత్, దీపక్, మారం సురేష్, బన్న రవి రాజా, కోట అరుణ కుమార్ పాల్గొన్నారు.

ఉచితంగా మట్టి గణపతులు పంపిణీ



నవతెలంగాణ-హాజీపూర్

జిల్లా కేంద్రానికి చెందిన ఎల్ఐసీ ఏజెంట్ మోటూరి అశోక్ ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడే ప్రయత్నంలో భాగంగానే ఈ మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నా అన్నారు. అశోక్.గత పదేళ్లుగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

ఆదర్శకళా సమితి సేవలు అభినందనీయం

నవతెలంగాణ-జన్నారం

సాంస్కృతిక రంగంలో ఆదర్శ కళా సమితి సేవలు అభినందనీయమని బీఆర్ఎస్ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పీఆర్టీయూ భవన్‌లో నిర్వహించిన ఆదర్శ కళా సమితి 21వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదర్శ కళా సమితి కళాకారులు అనేక సందర్భాలలో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఆదుకుంటుందన్నారు, అనంతరం ఆదర్శ కళా సమితి ఆధ్వర్యంలో జాన్సన్ నాయక్ ను, ఎంపీపీని శాలువాతో సత్కరించారు. అంతకు ముందు కళాకారులకు మెమోంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాదాడి సరోజన, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, ఆదర్శ కళా సమితి మండల అధ్యక్షుడు లింగంపల్లి రాజలింగు, బాదావత్ ప్రకాష్ నాయక్, సర్పంచ్ జక్కు భూమేష్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు జాడి గంగాధర్, కోఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్, కందుకూరి రాజు, గుర్రం రాజారాంరెడ్డి సులువ జనార్ధన్ పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-తాండూర్

రంగారెడ్డి తుక్కుగూడలో నిర్వహించిన బహిరంగ సభకు మండల కాంగ్రెస్ శ్రేణులు తరలివేళ్లారు. ఆదివారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ ఇసా ఆధ్వర్యంలో ప్రత్యక వాహనాల్లో బయల్దేరారు. అటు మాదారం నుండి సూరం దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో అభిమానులు, కార్యకర్తలు సభకు వేళ్లారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

నవతెలంగాణ-నస్పూర్

వాస్తు శిల్పి, ప్రతిమశాస్త్ర పితామహుడు విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో, కలెక్టర్ బదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ బి.రాహుల్, డీసీపీ సుధీర్ రామ్నాథ్ కేకన్, బెల్లంపల్లి శాసనసభ్యులు దుర్గం చిన్నయ్యతో కలిసి విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతుల విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని, ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని తెలిపారు. పర్యావరణ పరిశుభ్రత, కాలుష్య నియంత్రణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా చెరువు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని తెలిపారు. విద్యావంతులు, మేధావులు తమ వంతు బాధ్యతగా



ప్రజలకు అర్థమయ్యే రీతిలో మట్టి వినాయక విగ్రహాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రభుత్వం తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా దాదాపు 200 కోట్ల మొక్కలను నాటి సంరక్షించడం జరుగుతుందని, ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో పర్యావరణ సమతుల్యత ఏర్పడి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో 10 వేల సీడ్ గణేష్ విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని, వచ్చే సంవత్సరం మట్టి విగ్రహాల ఉచిత పంపిణీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. విఘ్నాలకు అధిపతిగా పూజించే వినాయకుడి కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివద్ధి అధికారి వినోద్కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

మందమర్రి : పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మందమర్రి వీర బ్రహ్మేంద్రస్వామి, లక్ష్మి నరసింహస్వామి ఆలయాలలో నిర్వహించారు. విశ్వకర్మ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘ సభ్యులు మాట్లాడుతూ విశ్వకర్మల అభివృద్ధి కొరకు విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రకటించిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కస్తూరి నరసింహచారి, కటుకోజ్వల వేణు, పెద్దపల్లి సత్యనారాయణ, డింగరాచారి, రమణాచారి, చంద్రమౌళి, రాజయ్య పాల్గొన్నారు.



మందమర్రి లో..

జన్నారం : విశ్వకర్మ జయంతిని మండలకేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కడారుల నరసయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్‌చౌక్ వద్ద జెండాను ఎగురవేశారు. అనంతరం తెలంగాణతల్లి విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి జయశంకర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమములో ఎంపీపీ మాదడి సారోజన, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, టీఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ రాజరాంరెడ్డి. విశ్వా బ్రాహ్మణా, విశ్వ కర్మ ఐక్య సంఘం మండల అధ్యక్షుడు నర్సయ్య ప్రధాన కార్యదర్శి ఎన్.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బావండ్లపెల్లి శ్రీనివాస్, సంఘం నాయకులు కొత్త శ్రీనివాస్థ, శ్రీనివాస్, మునురి శేఖర్ పాల్గొన్నారు.



జన్నారంలో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
ఆదిలాబాద్
సోమవారం | సెప్టెంబర్ 18, 2023 | www.navatelangana.com

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విలీన దినోత్సవం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విలీన దినోత్సవాన్ని ఆదివారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్‌చౌక్‌లో మహనీయులకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. టీడీపీ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జీ అల్లూరి రాజారెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఎండీ రఫీక్, పార్లమెంటు కార్యదర్శి గంగసరపు



ఓమన్న, తెలుగు యువత అధ్యక్షులు గాలిపెల్లి నాగన్న, రాష్ట్ర టీఎన్టీయూసీ కార్యదర్శి భాను రాజేశ్వరరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పతిహార ప్రభాకర్, మండల నాయకులు అల్లూరి సంతోష్‌రెడ్డి, తుమ్మల చంద్రయ్య, సురేందర్ లాండ్గే మామిళ్ల బుచ్చన్న, నరేందర్, ఆకుల రాము పాల్గొన్నారు.

డాక్టర్లకు ఘన సన్మానం

నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని గిరిజన గ్రామాలైన చర్లపల్లి, ఝరి, గ్రామాలకు చెందిన గిరిజన డాక్టర్లను ఆదివారం నాయకులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఝరి గ్రామానికి చెందిన సీడం వంశీ, చర్లపల్లి గ్రామానికి చెందిన సీడం నరేష్ డాక్టర్లను మండల గిరిజన నాయకులు ఘనంగా సన్మానించారు. గిరిజన కుటుంబాల్లో ఇద్దరు డాక్టర్లు కావడం గిరిజనుల్లో చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్, పీఏసీఎస్ చైర్మెన్ శ్రీనివాసరెడ్డి, సీఈఓ బొమ్మరెడ్డి, ఎస్సీ సెల్



అధ్యక్షుడు గంగాధర్, రైతుబంధు నాయకుడు జీవన్‌రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు గంగాధర్, బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్లా, జనక్, మాధవ్, ఉపాధ్యాయులు రామచందర్, ముకుంద్, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మెన్ గడుగు గంగన్న, పలు గ్రామాల గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వంటావార్పుతో అంగన్‌వాడీల నిరసన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అంగన్‌వాడీ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న సమ్మె కొనసాగుతోంది. ఆదివారంతో ఈ సమ్మె ఏడో రోజుకు చేరుకోగా సమ్మెలో భాగంగా వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అక్కడే వంటలు చేసుకొని ఉద్యోగుల భోజనాలు చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సమ్మె శిబిరాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ సందర్శించి మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలను వారి డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ యాక్షన్ కమిటీని పిలిచి చర్చలు జరపాలని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్, అంగన్‌వాడీ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా నాయకులు రాధా, అంగన్‌వాడీ యూనియన్ సీఐటీయూ నాయకులు, పార్వతి మల్లికాంబ, మధునిక, కళావతి మయూరి, పద్మ, శోభ పాల్గొన్నారు.

డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని చించోలి(బి)చౌరస్తా వద్ద రూ.10లక్షల 50 వేలతో మంత్రి సొంత నిధులతో ఏర్పాటు చేసిన డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహన్ని ఆదివారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడారు. డా.బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని అన్నారు. అంబేద్కర్ ఆశలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త అల్లోల మురళీధర్ రెడ్డి, రైతుబంధు జిల్లా అధ్యక్షులు వెంకట్ రామ్‌రెడ్డి, నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్‌లు నారాయణరెడ్డి, మాణిక్‌రెడ్డి, అడెల్లి ఆలయ చైర్మెన్ అయిటి చందు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ రాజ్ మహ్మద్, స్థానిక సర్పంచ్ చాట్ల లక్ష్మీ రమేష్, నిర్మల్ జిల్లా అంబేద్కర్ సంఘ అధ్యక్షులు ముడుసు సత్యనారాయణ, అంబేద్కర్ అభిమాన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఏర్పాటుకు ఆదివారం సర్పంచ్ సురేందర్ యాదవ్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సమర యోధుడు సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఏర్పాటు కృషి చేస్తామన్నారు. అలుపెరుగని పోరాటం చేసిన వీరుడు, ప్రతి ఒక్కరూ సైనికులై సాగాలని సూచించారు. అలాగే నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం తన సొంత ఖర్చులతో ఎర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సోలంకి సత్యనారాయణ, నాయకులు ఇప్ప శ్రీను, రహీం, జ్ఞానేశ్వర్, రవి, సాయి, గణేష్, సుధాకర్, గట్టు బుచ్చన్న, మధు, అజ్జు, రహీం, రమ్య, ఇమ్రాన్ పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

నవతెలంగాణ-సారంగాపూర్

మండల కేంద్రంలో నిజాం విముక్తి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధ్భంగా ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా నిజాం విముక్తి ఉత్సవ కమిటీ అల్లాడి సూర్య నారాయణ మాట్లాడారు. నిజాం పరిపాలన నుంచి తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కోసం అప్పటి ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతోనే నిజాం నిరంకుశ పరిపాలన నుంచి 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు విమోచనం లభించిందన్నారు. వారి అరాచక పరిపాలన గుర్తుచేసుకున్నారు. దేశాన్ని ధర్మాన్ని రక్షించే బాధ్యత ప్రతి భారతీయుని బాధ్యతని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బీమా లింగం, చంద్ర ప్రకాష్‌గౌడ్, కార్ప్ విలాస్, వీరయ్య, మహేష్‌రెడ్డి, లక్ష్మణ్, రాము, నవీన్, రవీందర్‌రెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

వినాయక మండపాలకు విద్యుత్ అనుమతి తప్పనిసరి

నవతెలంగాణ-నార్నూర్

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో ఏర్పాటు చేసే వినాయక మండపాల్లో నిర్వాహకులు విద్యుత్ సంస్థ నుంచి విద్యుత్ అనుమతి తప్పనసరిగా తీసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగం కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అనధికార విద్యుత్ వినియోగం చేయవద్దని సంస్థ నుంచి కనెక్షన్ పొంది, నాణ్యమైన విద్యుత్ వినియోగం చేసుకోవాలని కోరారు.

రోగులకు పండ్ల పంపిణీ

నవతెలంగాణ-బోథ్

మండలంలోని సాకెర గ్రామానికి చెందిన బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మానాల శేఖర్ తండ్రి వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకటి దశరథ్ చేతుల మీదుగా రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అలాగే వర్ధంతి సందర్భంగా నాయకులు ఆయన తండ్రికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు జక్కుల వెంకటేష్, రవి, భోజన్న, సూర్యనగర్, సాకెర యూత్ సభ్యులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-బోథ్

మండలంలోని సొనాల గ్రామానికి చెందిన సింగరపు చరణ్ గతవారం రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. ఆదివారం ఎంపీపీ తుల శ్రీనివాస్ బాధితున్ని పరామర్శించి, రూ. 10వేల



ఆర్థిక సాయం అందించారు. మెరుగైన వైద్యం అందించేల తన వంతుగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించేల బీజేపీ యత్నాలు సాగిస్తుందని సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు బండి దత్తాత్రి అన్నారు. వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా రిమ్స్ ఎదుటగల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా స్వాతంత్ర సమరయోధుడు, వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రామ్ కిషాన్ శాస్త్రి స్థూపం వరకు సాగింది. ఇక్కడ స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం సైన్యాంనం, దొరలు, రజాకార్లకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాటం చేసి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశారన్నారు. ఈ ఘన చరిత్ర నాటి రైతాంగ సాయుధ పోరాటానిదన్నారు. కానీ నేడు బీజేపీ విమోచన దినోత్సవం పేరుతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తుందన్నారు. నాటి స్వాతంత్ర, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఏమాత్రం పాత్రలేని వారు నేడు విమోచనం దినోత్సవం పేరుతో చరిత్రను వక్రీకరిస్తున్నారన్నారు. సాయుధ పోరాటం వల్లే భూ సీలింగ్, కౌలుదారుల చట్టాన్ని తీసుకువచ్చి, ప్రభుత్వాలు ప్రజలకు భూములను పంపిణీ చేసిన చరిత్రన ఉందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మళ్ళీ ఆ భూములను కార్పొరేట్లకు అప్పగించే దిశగా ప్రయత్నాలు చేపడుతుందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయకుండా రైతు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా రైతుల నడ్డి విరుస్తుందన్నారు. మతతత్వాన్ని రెచ్చగొట్టేలా ప్రయత్నాలు చేస్తుందనా్రు. నాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4,000 మంది కమ్యూనిస్టులు తమ ప్రాణాలను త్యాగం చేయడం ద్వారానే పది లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసుకోవడం జరిగిందన్నారు.

ఆ పోరాట ఫలితంగానే నిజాం సంస్థానం ఇండియన్ యూనియన్‌లో భాగస్వామ్యమైందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలందరికీ భూమిని ఇవ్వాలి పోడు భూములకు పట్టాలను ఇవ్వాలని, ప్రజలందరూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో హక్కుల సాధన కోసం పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, ఆర్.సురేందర్, నాయకులు లంక జమున, శకుంతల, రమాకాంత్, ఆనంద్, భార్గవ్, దశాంత్, శేఖర్, కృపాకర్, ఆశన్న పాల్గొన్నారు.

20వరోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యాశాఖ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారంతో ఈ సమ్మె 20వ రోజుకి చేరుకుంది.

ఇందులో భాగంగా సమ్మె శిబిరం వద్ద ఉద్యోగులందరూ ప్రభుత్వం మొండి వైఖరిని ఖండిస్తు, చేతులకు సంకెళ్ల వేసుకుంటూ, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత ఫోటోలను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. తెలంగాణ విమోచన దినం పురస్కరించుకుని స్వరాష్ట్రంలో కూడా బానిసలుగా, సంకెళ్ల వేసుకొని ఉద్యమం చేయాలా అంటూ ప్రశ్నించారు. తమ బానిసత్వం కేసీఆర్ ఎప్పుడు తొలగించి, న్యాయం చేస్తారని అన్నారు. గొప్పలు, చెప్పిన బంగారు తెలంగాణ ఇదేనా



అన్నారు. అన్యాయం జరిగితే 20 ఏండ్లు, బానిసలుగా ఉండి ఇంకా ఇలాగేనా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పడాల రవీందర్ మాధవ్, ప్రకాష్, ధరంసింగ్, వెంకటి, రేణుక, హిమబిందు, సలీం, సోమన్న, పోచ్చన్న, చిరంజీవి పాల్గొన్నారు.

ముగింపు సభకు బయలుదేరిన సీపీఐ జిల్లా నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే 75వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ ముగింపు సభకు సీపీఐ జిల్లా నాయకులు ఆదివారం బయలుదేరారు. ఈ సందర్భంగా పార్టీ సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ మాట్లాడుతూ సీపీఐ పార్టీది



లక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంపిణీని చేసి ఎల్లప్పుడు ప్రజల సమస్యల గురించి పోరాడే చరిత్ర ఉన్న పార్టీ అన్నారు. ఈ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొనని పార్టీలు ఓట్ల రాజకీయం కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేశామని సభలు జరుపుకోవడం విడ్డురంగా ఉందన్నారు. ఎల్లప్పుడూ ప్రజల సమస్యలపై పోరాడే సీపీఐ పార్టీ తప్ప ఇంకో పార్టీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రజల బతుకుల్లో వెలుగులు తెప్పిస్తానన్న సీఎం కేసీఆర్ హామీలు మరిచి గాలిలో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. సభకు బయలు దేరినవారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిల్క దేవిదాస్, వివిధ మండలాల కార్యదర్శులు జాకీర్, కళ్లెపెల్లి గంగయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మెస్రం భాస్కర్, నాయకులు సురేష్, కైలాస్ రవి, సురేష్ తరుణ్ సంతోష్, నరేష్, గేడం కేశవ్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగుల అరెస్ట్

- 24 గంటల్లో కేసును చేదించిన పోలీసులు



నవతెలంగాణ-లక్ష్మణచాంద

బీర్ కోసం జులాయిలు అంబేద్కర్ విగ్రహం చేయి ధ్వంసం చేసిన సంఘటన మామడ మండలంలోని దిమ్మదుర్తి గ్రామంలో చోటు చేసుకుంది. అంబేద్కర్ విగ్రహం పాక్షిక ధ్వంసం కేసును పోలీసులు 24 గంటల్లో చేధించారు. డీఎస్పీ పి.గంగారెడ్డి, సీఐ నవీన్ కుమార్, ఎస్సై శ్రీకాంత్, సంఘటన గురించి ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. మామడ మండలం దిమ్మదుర్తి గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు శుక్రవారం రాత్రి తన స్నేహితుడు అయిన రవితేజ పుట్టినరోజు వేడుకలకు దిమ్మదుర్తి బస్టాండ్ వద్దకు వెళ్లి బర్త్ డే కేక్ కట్ చేసిన తర్వాత మందు పార్టీ చేసుకున్నారు. మద్యం తాగిన తర్వాత మసవేని రాజేష్‌గౌడ్, అలకుంట నితీష్, కొమిరె దీలిప్, సంపంగి శ్రీధర్, మరో బాలునితో కలిసి అనిల్ కుమార్‌తో... ఒరేయ్ నువ్వు అంబేద్కర్ విగ్రహం పగుల గోడితే నీకు కాటన్ బీర్లు తెప్పిస్తాంరా అని అనిల్ కుమార్‌ను రెచ్చగొట్టారు. దీంతో అనిల్ కుమార్ అట్టి విగ్రహం మెట్ల సాయంతో గద్దె పైకి ఎక్కి విగ్రహం కుడి చేయిని, తన రెండు చేతులతో పట్టుకొని గట్టిగా అటు, ఇటు ఊపీ విగ్రహం కుడి చేయి విరగగొట్టాడు. ఇట్టి విషయం గూర్చి ఫిర్యాదు రాగా ఏస్పీ ప్రవీణ్ కుమార్, డీఎస్పీ గంగారెడ్డి ఉత్తర్వుల మేరకు సోన్ సీఐ నవీన్ కుమార్, మామడ ఇన్‌చార్జీ ఎస్సై శ్రీకాంత్, పోలీస్ స్టేషన్ సిబ్బంది సంఘటన స్థలం వద్దకు చేరుకొని, సంఘటన స్థలాన్ని పరిశీలించి, డాగ్ స్కాడ్, పింగర్ ప్రింట్ నిపుణుల సాయంతో కేసు దర్యాప్తు ప్రారంభించారు. 24 గంటల్లో కేసును చేధించారు. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. నిందితుల నుంచి రెండు మొబైల్ ఫోన్స్, నేర స్థలం నుంచి ఖాళీ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. తర్వాత ఆరుగురు నిందితులను మేజిస్ట్రేట్ ముందు రిమాండ్ నిమిత్తం హాజరు పరిచారు. సంఘ విద్రోహ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ నవీన్ కుమార్, ఎస్సై శ్రీకాంత్ హెచ్చరించారు. కేసును త్వరితగతిన చేధించిన సోన్ సీఐ, మామడ ఇన్‌చార్జీ ఎస్సై, మామడ పోలీస్ సిబ్బందిని ఎస్పీ, డీఎస్పీని అభినందించారు.

పురుగులమందు తాగి యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-బజార్‌హత్నూర్

పురుగులమందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కాండ్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కాండ్లి గ్రామానికి చెందిన సిడాం నిఖిల్(22) ఉన్నత చదువులు చదివినా ఉద్యోగం రాలేదని మనస్థాపానికి గురై పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ నిఖిల్ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు ఏఎస్సై ధారా సింగ్ తెలిపారు.

ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో సంబరాలను ఏర్పాటు చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్, రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి కేక్ కాట్ చేసి ప్రధానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో మారుమూల జిల్లాగా పిలువబడే ఆదిలాబాద్‌పై చిన్న చూపు చూసే పార్టీలను అంతం చేసి ఆదిలాబాద్ జిల్లాకు రైలు మార్గాలు, అంతర్జాతీయ రోడ్డు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అందించిన ఘనత కేవలం నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. దేశ సేవలో నిమగ్నమై ఏ ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా అలుపెరుగని శ్రమను భారత దేశ ప్రజలకు అందించిన ఏకైక నాయకుడని అన్నారు. కార్యక్రమంలో నాయకులు విజయ్, మయూర్ చంద్ర, చిలుకూరు జ్యోతిరెడ్డి, దినేష్ మాటోలియ, రాజేష్ జోగు, రవి, మహేందర్, సోమ రవి, గొర్ల రాము, గంగారెడ్డి పలువురు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్ : నర్సాపూర్(జి) మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ 73వ జన్మదిన వేడుకలు ఆదివారం బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బరుకుంట నరేందర్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ రాజకీయ చతురతతో భారత దేశాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఆయన పుట్టిన రోజును నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు దూసముడి సవీన్, నాయకులు పల్లపు రాజు, పర్స మహేశ్, దర్శనం రవి, యాటకారి ప్రవీణ్, రాజు, గణేష్, రాకేష్ పాల్గొన్నారు.

బాసర : దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బాసర క్షేత్రంలో ఆదివారం బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సరస్వతిదేవి అమ్మవారి సన్నిధిలో దేశ ప్రధాని పేరు మీద అర్చకులు ప్రత్యేక కుంకుమార్చన పూజలు చేశారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కోశాధికారి నర్సింగరావు, కిషోర్ దేశాయ్, సుద్ద సాయిబాబా, జలంధర్, పట్టణ అధ్యక్షుడు సుభాష్ యాదవ్, సాయినాథ్, చంద్రకాంత్, సురేష్ పాల్గొన్నారు.

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరులు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించే వరకు బీజేపీ పోరాడుతూనే ఉంటుందని ఇది జాతీయ సమైక్యతా దినోత్సవం కాదని బీజేపీ ప్రతి సంవత్సరం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయం ఎదుట విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎందరో మంది త్యాగదనులు తమ ప్రాణాలను పణంగా పెట్టి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. నిజాం రాజులు తెలంగాణ ప్రజల మానాలను లెక్కచేయకుండా, చట్ట విరుద్ధంగా పనులకు పాల్పడిన నిజాం రాజులను తరిమికొట్టి నేడు అసలైన స్వాతంత్ర్యాన్ని తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్న రోజని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ అధికారంలోకి రాకముందు అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహిస్తామని ఎన్నో సందర్భాల్లో అన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ కండ్లు నెత్తికెక్కి కొందరి ఓటు బ్యాంకుకోసం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జాతీయ సమైక్యతా దినోత్సవంగా నిర్వహించుకోవడం సిగ్గు చేటన్నారు. ఆదిలాబాద్ గోండు బిడ్డ కుమురం భీం త్యాగాలను మళ్లీ మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒకప్పుడు ఆదిలాబాద్ జిల్లాను పాలించిన నిజాం రాజులను ఆదిలాబాద్ అడవుల్లో ముప్పు తిప్పలు పెట్టి వీరమరణం పొందారని గుర్తుచేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు లోక ప్రవీణ్‌రెడ్డి, సుహాసినిరెడ్డి, చిలుకూరి జ్యోతిరెడ్డి, జోగు రవి, దినేష్ మాటోలియా, వేదవ్యాస్, ఆకుల ప్రవీణ్, రత్నాకర్‌రెడ్డి, కృష్ణ, రాము, భీమ్‌సేన రెడ్డి, రాకేష్ ఉన్నారు.

దిలావర్‌పూర్ : మండల కేంద్రంలోని ఏకనాథ్ ఆలయం వద్ద తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం బీజేపీ నాయకులు కోడె మధు కుమార్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పీసరి శైలేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం అహంకారపూరిత నిజాం పాలనకు చరమగీతం పాడి 1948 సెప్టెంబర్ 17 భారత దేశంలో విలీనమయిందని తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విరేష్ కుమార్, కొత్మీరి గంగారెడ్డి, ధని నర్సయ్య, సల్ల ప్రకాశ్‌రెడ్డి, కోడె ముత్యం, విజయ్, జంగం సాయినాథ్, నిమ్మల నవీన్, మహేశ్వర్ పాల్గొన్నారు.

నర్సాపూర్(జి)లో..

మండల కేంద్రంలోని బోయవాడలో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం బీజేపీ నాయకులు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి బరుకుంట నరేందర్ మాట్లాడుతూ భారత దేశ వ్యాప్తంగా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది కాని, కశ్మీర్, జునాగడ్, హైదరాబాద్ సంస్థానాలు మాత్రం భారత దేశంలో ఆలస్యంగా విలీనమయ్యాయని, నిజాం సంస్థానం మాత్రం సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో ద్వారా 1948 సెప్టెంబర్ 17న భారత్‌లో విలీనం అయ్యిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు కండేల శివ, మండల ఉపాధ్యక్షుడు దుసముడి సవీన్, పల్లపు రాజు, పర్స మహేశ్, ప్రవీణ్, రవి, చందు, రాజు, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

ఉట్నూర్ : తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో విమోచన దినోత్సవం సందర్భంగా జెండాలను ఎగురవేసి నినాదాలు చేశారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్, బీజేపీ, తెలంగాణ అమృత మహోత్సవ సమితి ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు. ఆయా పార్టీల నాయకులు కందుకూరి రమేష్, కొండెరి రమేష్, సాడిగే రాజ్ గోపాల్ ఉన్నారు.

కడెం : తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం వేడుకలు ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు ధర్మాజీ కిష్టయ్య జాతీయ జెండా ఎగరవేసి పార్టీ శ్రేణులతో కలిసి మిఠాయిలు పంచుకొని సంబురాలు నిర్వహించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత సంవత్సరం నుంచి రాష్ట్ర విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రాన్ని ప్రబంధ హస్తాల నుంచి విముక్తి చేసి మన రాష్ట్ర ప్రజలకు బహుమతిగా బీజేపీ రాబోయే రోజుల్లో అధికారికంగా ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరినాయక్, బీజేపీ వివిధ అనుబంధాల నాయకులు మందపల్లి రమేష్, కర్ణాటక భీమన్న, తుమ్మల శ్రీహరి, రమణారెడ్డి, ధీరజ్, సుధాకర్, హరీష్ పాల్గొన్నారు.

పైరవీకారుల నుంచి క్వార్టర్లను స్వాధీనం చేసుకోవాలి

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పైరవీలు చేసే వారి నుంచి క్వార్టర్లను సింగరేణి స్వాధీనం చేసుకోవాలి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మందమర్రి ఏరియాలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ఆక్రమించుకున్న క్వార్టర్లన్నింటిని ఖాళీ చేసి కార్మికులకు అందించాలన్నారు. యాజమాన్యం వెంటనే క్వార్టర్ల ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేసి, రాజకీయ నాయకుల లెటర్ ప్యాడ్‌ల ద్వారా కేటాయించిందని, వాటిని కార్మికులకు అందించాలన్నారు. ఉన్నత స్థాయి అధికారులు దృష్టి సారించి కంపెనీ ఆస్తులను కాపాడాలన్నారు. యాక్టింగ్ ప్రమోషన్ ఇవ్వడంలో యాజమాన్యం ఆలస్యం చేస్తున్న, ప్యానల్ లిస్టును గనులపై నోటీస్ బోర్డులలో వేసి యాక్టింగ్ ప్రమోషన్లు భర్తీ చేయాలన్నారు. అన్ని యూనియన్లను సమానంగా చూస్తామని డైరెక్టర్ చెప్పిన ఉత్తర్వులను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, ఆర్గనైజరులు జే.వెంకటేష్, జడల ప్రవీణ్, నాగవెల్లి శ్రీధర్, అయిందాల శ్రీనివాస్, కె.చైతన్య రెడ్డి, రమేష్, బంగారు శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆలవాల సంజీవ్ పాల్గొన్నారు.